అంధ్రపత్రిక దినపత్రిక
1—8—74 తేదీ నుండి చందా రేట్లు

	పోస్టు లేకుండా	పోస్టుద్వారా
దినపత్రిక	0—25 పైసలు	
సంవత్సరమునకు —	రు. 88—00	95—20
ఆరుమాసములకు —	రు. 44—00	47—60
3 మాసములకు —	రు. 22—50	24—30
1 మాసమునకు —	రు. 7—50	—

ఉదయం దినపత్రిక

ఆంధ్రపత్రిక

విజయవాడ
సోమవారం
11—2—1975
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 306
పుటలు : 4
వెల : 25 పైసలు

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఎరువులపై పాక్షికంగా కంట్రోలు తొలగింపు జరగదు: మంత్రి శ్రీ చొక్కారావు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: ఎరువులపై పాక్షికంగా కంట్రోల్ తొలగించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని వ్యవసాయమంత్రి శ్రీ బి. చొక్కారావు నేడు శాసనమండలిలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో స్వామి పుష్పకాల పై ఎరువుల సంకటం గురించి శ్రీ పి. భుజంగరావు (సి. టి. ఎస్.) ప్రశ్నపై జరిగిన చర్చ ప్రశ్నలకు సందర్భంలో ఆయన ఈ జవాబిచ్చారు.

శ్రీ సూర్యప్రకాశరావు (కాం) శ్రీ వి.రామారావు (జన.సం) శ్రీ ఎల్.ఎస్.రాజు (జన.సం) ప్రభృతులు ఎరువుల రైతులకు చాలినంతగా దొరకడంలేదని ఫిర్యాదుచేశారు. ఏ గ్రామంవారికి ఆ గ్రామంలోనే ఎరువులు లభించాలని వారు వాదించారు.

పరిస్థితి చాలా సులువైనదని, ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎరువుల కోటా ఏటేటా పెంచుతూనే వుందని, భవిష్య పంట కోసం రెండు లక్షల టన్నులు కేటాయించబడిందని మంత్రి చెప్పారు. అయినప్పటికి రైతుల విమర్శలను దృష్టిలో వుంచుకొని, ఎక్కువ కోటా కోసం కేంద్రంపై తాను పత్తిడి తెస్తూనే వున్నానని ఆయన అన్నారు.

ఈ నెల 14న యు. పి. మంత్రివర్గ విస్తరణ

లక్నో, ఫిబ్రవరి 10: ఉత్తరప్రదేశ్‌లో బహుశా మంత్రివర్గం ఈ నెలాఖరు ఆఖరు ప్రాంతంలో విస్తరించబడగలదని అధికార వర్గాలద్వారా తెలుస్తోంది. కొత్త మంత్రులు బహుశ ఈ నెల 14 న ప్రమాణస్వీకారం చేస్తారు.

కొత్తగా చేరే వారిలో కాబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు ఉంటారని, ఒక రెండు డిప్ మంత్రులకు కూడా అవకాశం లేకపోలేదని తెలుస్తోంది. అయితే మంత్రి వర్గ సభ్యుల సంఖ్య 25 కు మించదు. ప్రస్తుతం 11 మంది ఉన్నారు.

ప్రస్తుత మంత్రులలో ఇద్దరు, లేదా ముగ్గురివి తప్పించి, వారికి పార్టీ కార్యక్రమాల నిర్వహణను అప్పగిస్తారని ముఖ్యమంత్రి నర్సింహారావు ద్వారా తెలుస్తోంది.

బడ్జెట్ సమావేశం అనంతరం ఏప్రిల్ లోగాని, మే నెలలో గాని మరల మంత్రివర్గ విస్తరణ జరగవచ్చు.

ఢిల్లీలో ప్రధాని శ్రీమతి గాంధీతోను, కాంగ్రెస్ అధిష్టానవర్గంతోను సంప్రదింపులు జరిపి, ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ నేడు లక్నోకి తిరిగి వచ్చారు. అవసరమని భావించినప్పుడు మంత్రివర్గ విస్తరణ చేయవలసిందని ఆయనకు సలహా ఇవ్వబడినట్లు తెలుస్తోంది.

శాసనసభ బడ్జెట్ సమావేశం ఈ నెల 18 న ప్రారంభం అవుతున్నందున మంత్రివర్గ విస్తరణ అవసరమని భావించారు.

—:o:—



రైల్వే మంత్రిగా శ్రీ త్రిపాఠీ : దీక్షిత్‌కు నౌకా, రవాణాశాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: శ్రీ కమలాపతి త్రిపాఠీ రైల్వేమంత్రిగా నియమితులైనారు. ఇంతవరకు ఏ పోర్టుఫోలియో లేనిమంత్రిగా వున్న శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌కు నౌకా, రవాణాశాఖ అప్పగించబడింది. ఆంధ్ర భవన్ నుండి సమాచారం అందక ప్రజలకు తెలుపుతున్నది.

పాకిస్తాన్‌లో జాతీయ అవామీపార్టీ నిషేధం: వలీఖాన్ సహా అగ్రనాయకులందరి అరెస్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : పాకిస్తాన్ ప్రభుత్వం నేడు జాతీయ అవామీ పార్టీని నిషేధించింది. ఆ పార్టీకి చెందిన అన్ని ఆస్తులను నిధులను స్వాధీనం చేసుకున్నది. ఈ విషయాన్ని రేడియో పాకిస్తాన్ తెలియ జేసింది.

జాతీయ అవామీపార్టీ పాకిస్తాన్ సర్వసత్తాక సమైక్యతకు, సమగ్రతకు భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తున్నట్లు, సమ్మతం కలిగినందని పాకిస్తాన్ ప్రభుత్వం ఒక గెజెట్ ప్రకటనలో పేర్కొన్నది.

1962 రాజకీయ పద్ధతి చట్టం కింద ఈ చర్య తీసుకున్నారు.

వాయువ్య సరిహద్దు రాష్ట్రం అంతరంగిక శాఖామంత్రి హయత్ మహమ్మద్‌ఖాన్ సెర్పావో పేలుడులో మృతి కారణమయిన బాంబుపేలుడు సంఘటన గురించి పాక్ రేడియో మరికొన్ని వివరాలను తెలియజేసింది.

పెషావర్ విశ్వవిద్యాలయంలోని చారిత్రక వ్యవహారాల సంస్థానికి నిధులు యివ్వడానికి మంత్రి నిరాకరించినప్పుడు బాంబుపేలుడు జరిగింది. చారిత్రక వ్యవహారాల సంస్థాపకుడు ప్రొఫెసర్ సెర్పావ

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. పుష్య బ. అమావాస్య:

1975 వ సం. ఫిబ్రవరి 11 మంగళవారం సూర్యో: బ. అమావాస్య: ఉ. 10.47, భానువు: రా. 3.37, శేష పర్యంతం: ఉ. 6.58 వరకు.

1975 వ సం. ఫిబ్రవరి 12 బుధవారం బుధ. శుద్ధ పాడ్యమి: ప. 1.18, శతభిష: తె. 6.35. వర్జ్యం: ప. 11.42 మొదలు 1.30 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. పుష్య బ. అమావాస్య: మంగళవారం

బీహార్ కాంగ్రెస్ నాయకత్వం

బీహార్‌లో కాంగ్రెస్‌పార్టీ రాజకీయాలు, ఆ రాజకీయాలపట్ల అధిష్ఠానవర్గం వైఖరి అర్థం కానంత విచిత్రంగా తయారైనాయి. రాష్ట్ర శాసనసభాకాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు పార్టీ నాయకత్వం మారాలని పదే పదే అధిష్ఠానవర్గానికి విజ్ఞప్తులు చేయడం, అధిష్ఠానవర్గం సస్పేమీ అటు వంటిది వల్లకాదని తిరస్కరిస్తూ రావడం దాదాపు పరిపాటి అయిపోయింది కాగా మొన్న పార్టీలో రెండు బలీయమైన వర్గాల — వ్యవసాయ మంత్రి జగన్నాథమిశ్రా, రెవెన్యూ మంత్రి కేదార పాండేలకు—చెందిన వారు సుమారు 150 మంది పార్టీనాయకులైన గవూర్‌పై అవిశ్వాసం ప్రకటిస్తూ, ఆయన నాయకత్వాన్ని తాము ఇక గుర్తించడం లేదని చెబుతూ గవర్నర్‌కు, అధిష్ఠాన వర్గానికి స్పష్టంగా తెలియపరచినప్పటికీ నాయకత్వం మారే సమస్య లేదు, ముఖ్యమంత్రిగా గవూర్ కొనసాగవలసిందేనని అధిష్ఠానవర్గం ఆదేశ పూర్వకంగా తెలపడంలో ఆశ్చర్యపడవలసినదేమీ లేదు.

శ్రీ గవూర్ అధిష్ఠానవర్గం అభ్యర్థియై ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న వ్యక్తి. అధిష్ఠానవర్గం మద్దతు చూసుకొని పార్టీలో తనకు మెజారిటీ ఉన్నదని ఆయన బాహాటంగా ఉండటం సహజం. అయితే తన మెజారిటీ గురించి పార్టీలో కొందరు ప్రశ్నిస్తున్నప్పుడు, అధిష్ఠానవర్గం సుదృఢత తనకు తగినంత ఉన్నదనుకునే గవూర్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, సందేహాన్ని వివృత్తి చేయవచ్చు. అందుకు ఆయన సంసిద్ధంగా ఉన్నాడో లేడో చెప్పలేముగాని అధిష్ఠానవర్గం మాత్రం ఎంతమాత్రమూ సిద్ధంగా లేదు. అధిష్ఠానవర్గం అభ్యర్థిని ప్రోత్సహించాలన్న సంకల్పం తనకు లేదని అమెరికా ఇదివరలో చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, ప్రస్తుత నిర్ణయం ఆ లక్ష్యసాధనకు అనుగుణమైనదేనా? అని శ్రీ స్వరణ్‌సింగ్ ప్రశ్నించారు. అమెరికా చర్య ఉపఖండంలో ఆయుధ పోటీని ప్రోత్సహిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

భారతప్రభుత్వం షేక్ అబ్దుల్లాతో ఏదో ఒక అవగాహనకు వస్తే దేశవ్యాప్తంగా హర్షాలకు తాము పిలుపు ఇచ్చగలమని పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ జుల్ఫీ. ఏ. భుట్టో చేసిన ప్రకటన "విచిత్రంగా" ఉన్నదని రక్షణమంత్రి అభివర్ణిస్తూ, ఇది భారతదేశం ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనడమేనని అన్నారు. జమ్ము, కాశ్మీరులో షేక్ అబ్దుల్లా వంటి వ్యక్తులను, తదితరులను జాతీయ జీవన వాహినిలో ప్రవేశపెట్టడమే మన అభిమతమని తెల్పుతూ, ఇలాంటి చర్య శ్రీ భుట్టోకు "కడుపు మంట" ఎందుకు కలిగించాలో తమకు ఆశ్చర్యంగా ఉన్నదన్నారు.

సంక్లిష్టమైనవి నవీన రక్షణ సామగ్రుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించాల్సి భారతదేశం బాగా ఆలోచించి నిర్ణయించుకొన్న విధానమని శ్రీ స్వరణ్‌సింగ్ తెలిపారు. అవసరం వచ్చినప్పుడు అందగా నిలిచిన మిత్రులు భారతదేశానికి ఉన్నప్పటికీ భద్రతాదళాలు, రక్షణ సామగ్రులు విషయంలో ఇతరులపై ఆధారపడరాదన్నది ప్రభుత్వ విధానమని చెప్పారు.

"దిగుమతి చేసుకున్న ఆయుధాలపై భరోసా పెట్టుకోవడం కంటే స్వయంగా ఉత్పత్తి చేసుకున్న ఆయుధాలపై ఆధారపడటం భారతదేశానికి గర్వ కారణం" అని శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు.

ఆసియాలోనే కాక, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో ప్రత్యేకించి ఆఫ్రికాలో వలస తత్వం, జాతి విచక్షణ, సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలు భారత దేశం మద్దతును శ్రీ స్వరణ్‌సింగ్ పునరుద్ఘాటిస్తూ వలసతత్వం, జాతి విచక్షణ, సామ్రాజ్యవాదం కొనసాగుతున్నంత కాలం మనం ప్రశాంతంగా ఉండజాలమని అన్నారు. వలసతత్వానికి, జాతి విచక్షణకు వ్యతిరేకంగా పోరాటం జరుపుతున్న దక్షిణ ఆఫ్రికా, రొడీషియా ప్రజలకు భారతదేశం మద్దతును ఆయన అందజేశారు.

భారతదేశం అణుపరిక్షణ్ణ విజయం సాధించినప్పుడు అమెరికా వంటి దేశం పైరాన్ని ప్రస్తావించి ఇదివరలో ఈ విధానాన్ని వ్యతిరేకించిన అమెరికా వంటి దేశం పైరాన్ని ఇది భారతదేశానికే కాక, ఇతర పద్నాలుగు దేశాలకు కూడా అత్యంత అనుకూలమైన విధానమని యిప్పుడు అంగీకరించాయని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

పాక్‌కు ఆయుధ సరఫరాలపై నిషేధం రద్దుకై అమెరికా యోచన: స్వరణ్‌సింగ్ తీవ్ర విమర్శ

బెంగుళూరు, ఫిబ్రవరి 10: పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరాలపై నిషేధాన్ని అమెరికా ఎత్తివేస్తున్నట్లు వెలువడిన వార్తలు భారత దేశానికే కాక, ఈ ప్రాంతమంతటా కూడా తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నవని రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న ఇక్కడ అన్నారు.

"అమెరికా తలపెట్టిన ఈ నిర్ణయం ఎలాంటి పరిణామం నిలువదు. ఇది హిందూ మహాసముద్ర ప్రాంతంలో కొత్తగా ఉద్రిక్తతలకు దారితీసి, ఉపఖండంలో సంఘర్షణలు మామూలు స్థాయికి తెచ్చుకొనే కృషికి అవరోధం కలుగుతుంది" అని కూడా రక్షణ మంత్రి రక్షణ శాఖ సిబ్బంది అనిల భారత సమ్యా త్రైవార్షిక మహాసభను ప్రారంభిస్తూ వ్యాఖ్యానించారు.

భారతదేశంతో తన సంబంధాలను మామూలు స్థాయికి తెచ్చుకొనడమే తన అభిమతమని, ఈ ప్రాంతంలో ఆయుధ పోటీని ప్రోత్సహించాలన్న సంకల్పం తనకు లేదని అమెరికా ఇదివరలో చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, ప్రస్తుత నిర్ణయం ఆ లక్ష్యసాధనకు అనుగుణమైనదేనా? అని శ్రీ స్వరణ్‌సింగ్ ప్రశ్నించారు. అమెరికా చర్య ఉపఖండంలో ఆయుధ పోటీని ప్రోత్సహిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

భారతప్రభుత్వం షేక్ అబ్దుల్లాతో ఏదో ఒక అవగాహనకు వస్తే దేశవ్యాప్తంగా హర్షాలకు తాము పిలుపు ఇచ్చగలమని పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ జుల్ఫీ. ఏ. భుట్టో చేసిన ప్రకటన "విచిత్రంగా" ఉన్నదని రక్షణమంత్రి అభివర్ణిస్తూ, ఇది భారత దేశం ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనడమేనని అన్నారు. జమ్ము, కాశ్మీరులో షేక్ అబ్దుల్లా వంటి వ్యక్తులను, తదితరులను జాతీయ జీవన వాహినిలో ప్రవేశపెట్టడమే మన అభిమతమని తెల్పుతూ, ఇలాంటి చర్య శ్రీ భుట్టోకు "కడుపు మంట" ఎందుకు కలిగించాలో తమకు ఆశ్చర్యంగా ఉన్నదన్నారు.

సంక్లిష్టమైనవి నవీన రక్షణ సామగ్రుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించాల్సి భారతదేశం బాగా ఆలోచించి నిర్ణయించుకొన్న విధానమని శ్రీ స్వరణ్‌సింగ్ తెలిపారు. అవసరం వచ్చినప్పుడు అందగా నిలిచిన మిత్రులు భారతదేశానికి ఉన్నప్పటికీ భద్రతాదళాలు, రక్షణ సామగ్రులు విషయంలో ఇతరులపై ఆధారపడరాదన్నది ప్రభుత్వ విధానమని చెప్పారు.

"దిగుమతి చేసుకున్న ఆయుధాలపై భరోసా పెట్టుకోవడం కంటే స్వయంగా ఉత్పత్తి చేసుకున్న ఆయుధాలపై ఆధారపడటం భారతదేశానికి గర్వ కారణం" అని శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు.

ఆసియాలోనే కాక, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో ప్రత్యేకించి ఆఫ్రికాలో వలస తత్వం, జాతి విచక్షణ, సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలు భారత దేశం మద్దతును శ్రీ స్వరణ్‌సింగ్ పునరుద్ఘాటిస్తూ వలసతత్వం, జాతి విచక్షణ, సామ్రాజ్యవాదం కొనసాగుతున్నంత కాలం మనం ప్రశాంతంగా ఉండజాలమని అన్నారు. వలసతత్వానికి, జాతి విచక్షణకు వ్యతిరేకంగా పోరాటం జరుపుతున్న దక్షిణ ఆఫ్రికా, రొడీషియా ప్రజలకు భారతదేశం మద్దతును ఆయన అందజేశారు.

భారతదేశం అణుపరిక్షణ్ణ విజయం సాధించినప్పుడు అమెరికా వంటి దేశం పైరాన్ని ఇది భారతదేశానికే కాక, ఇతర పద్నాలుగు దేశాలకు కూడా అత్యంత అనుకూలమైన విధానమని యిప్పుడు అంగీకరించాయని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

వివిధ పథకాల అమలులో విద్యార్థుల కృషి: డా. నాగ్‌చౌదరి వివరణ

గూడూరు, ఫిబ్రవరి 10: జమూర్‌లాల్ మెమోరియల్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా. బి. డి. నాగ్‌చౌదరి వారాలు విద్యాసంస్థలను మొన్నటిసాయంత్రం సందర్శించారు. విద్యానగర్‌లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి కళాశాలలో వివిధ విద్యార్థి సంఘాలకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

విద్యార్థులను డిగ్రీలు తీసుకున్న తరువాత దేశంలో గల ప్రాబ్లెమ్స్ పరిష్కరించడానికి పంపాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీ జనార్దనరెడ్డి ప్రతిపాదనతో శ్రీ నాగ్‌చౌదరి ఏకీభవించారు. విశ్వవిద్యాలయం విద్యాధ్యాసానికి ముందుగా సైనిక శిక్షణ యివ్వాలన్నారు. ఇరుపక్షాల విద్యార్థులు బాధతలో ప్రవర్తిస్తారని గ్రామీణ ప్రాంతాలంటే అవగాహన ఉంటుందని అన్నారు.

కరస్పాండెంట్ శ్రీ జనార్దనరెడ్డి ఎం. పి. డా. నాగ్‌చౌదరి సేవల ప్రస్తుతించారు. ప్రిన్సిపాల్ శ్రీ వై. విశ్వనాథం ముఖ్య అతిథికి స్వాగతం చెప్పారు. విద్యాసంస్థల చూపించారు.

విద్యార్థి నాయకుడు ఎస్. లిల్లీక్రమరావు వందన సమర్పణ చేశారు.

వాకాడులోని బాలకృష్ణా సర్వీసు సెంటరు వద్ద పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి డా. నాగ్‌చౌదరికి స్వాగతం చెప్పారు.

బాలకృష్ణారెడ్డి సేవలను డా. చౌదరి ఒక సమావేశంలో ప్రస్తుతించారు. ఉపాధ్యాయులు బాగా కృషి చేసి విశ్వవిద్యాలయ వాతావరణం నెలకొల్పవలసిందిగా కోరారు.

నెల్లూరు కలెక్టరు శ్రీ బి. దానం అధ్యక్షత వహించారు. శ్రీ బాలకృష్ణారెడ్డి సంస్థ చరిత్రను వివరించారు.

శ్రీ బి. దేవభామణి వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

తక్కువ రేటుకు విద్యుత్‌సరఫరా యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: ఆంధ్రప్రదేశ్‌లో వొకరేటుకు విద్యుత్ సరఫరా కావడానికి తోడ్పడవలసిందిగా లైసెన్సియేట్ ఎంజినీర్స్ ఇంజినీర్ల సంఘం వారిని విద్యుత్ బోర్డు అధ్యక్షులు శ్రీ నార్లతాతారావుగారు. సంఘవార్షిక సమావేశంలో ఆయన ప్రసంగించారు.

జానియర్ స్థాయిలో గల అధికారులకు సీనియర్ అధికారులకంటె ప్రజలతో ఎక్కువ సంబంధాలు వుంటాయని అన్నారు. సమ్మెలు చేస్తామని బెదరించనందుకు సంఘంను ఆయన ప్రశంసించారు.

విద్యుత్‌బోర్డు అంటే గ్రామీణప్రాంతాలలో అంతగొప్పభావం లేదని విద్యుత్‌సరఫరా క్రమంగా పెరుగుతుందని రైతులకు విశ్వాసం లేకుండా పోయిందని సంఘ అధ్యక్షుడు, శాసన సభ్యుడు శ్రీ పి. గోవర్ధన రెడ్డి అన్నారు. డిప్లమోవారుగల సాధకబాధకాలను వివరిస్తూ శ్రీ పి. నరసింహమూర్తి వినతి పత్రం సమర్పించారు.

తిరుపతిలో మున్సిపల్ మంత్రి సుబ్బారాయుడు ఘెరావో

తిరుపతి, ఫిబ్రవరి 10: తిరుపతి పట్టణంలో మంచినీటి సరఫరా పరిస్థితిని వెంటనే సరచేయడుకు చేపట్టిన అత్యవసర పనులు నిరసనకు వారీ అయిన ఉత్తర్వులకు నిరసన తెలుపుతూ, నిన్న ఉదయం ఇక్కడి పలువురు పురుషులు, మహిళలు పురపాలక శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడును ఘెరావో చేశారు.

ఫిబ్రవరి 16వ తేదీలోగా ఈ ఉత్తర్వులను రద్దు చేయకపోతే, రు. 18.5 లక్షల ఖర్చులో నిర్మించబడిన మునిసిపల్ కార్యాలయం కొత్త భవనాలను రోజున ప్రారంభోత్సవం జరిపేందుకు ముఖ్యమంత్రి, పురపాలకశాఖ మంత్రిని అనుమతించబోమని కూడా వారు బెదరించారు.

మంచినీటి సరఫరా పథకం పని నిరంతరాయంగా కొనసాగుతుందని మంత్రి వాగ్దానం చేశారు. (పి. టి. ఐ.)

చమురు దిగుమతులను తగ్గించుకోడానికి 18 దేశాల నిర్ణయం

పారిస్, ఫిబ్రవరి 10: చమురు దిగుమతులను రోజుకు 20 లక్షల పీపాల చొప్పున తగ్గించుకోవాలని, చమురు ఉత్పత్తి దేశాలతో బేరమాడే పరిస్థితిని వెంటనే సరచుకునేందుకు వీలుగా తమ సొంత ఇంధన వనరులను వేగంగా అభివృద్ధి చేసుకోడానికి అమెరికా నాయకత్వాన 18 పారిశ్రామిక దేశాలు తీర్మానించుకొన్నాయి.

కరీంనగర్ సహకార నూలు నేతమిల్లుల యాజమాన్యంతో కార్మికుల వివాదం పరిష్కారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: కరీంనగర్ సహకార నూలు, నేత మిల్లుల యాజమాన్యాలు, కార్మికులు ఇరువురి నేత సంఘం నేతల మధ్య ఇరువైపుల వివాదాలు పరస్పర అంగీకారంతో పరిష్కారమయింది. ఉభయ పక్షాల మధ్య రాష్ట్ర ఇరువురి, చేనేత శాఖల మంత్రి శ్రీ కె. వి. రేవూరు, కార్మికశాఖా మంత్రి శ్రీ టి. అంజయ్య, జిల్లా కలెక్టరుల జోక్యం వల్ల ఈ పరిష్కారం సాధ్యమయింది.

ఈ ఒప్పందం మీద మొన్న ఉభయ పక్షాల ప్రతినిధులు వరంగల్‌లో డిప్యూటీ కార్మిక కమిషనర్ సమక్షంలో సంతకాలు చేశారు. దీనివల్ల నిమ్నశ్రేణి పనివారికి ఒక్కొక్కరికి నెలకు 30 నుంచి 40 రూపాయల వరకు, అంత నైపుణ్యం కాని వారికి 40 నుంచి 60 రూపాయల వరకు అదనంగా లభిస్తుంది. 1974 జనవరి 1 నుంచి ఈ ఒప్పందం అమలు జరుగుతుంది.

ఈ విధమైన సమగ్ర పరిష్కారం కుదర్చడంలో తోడ్పడిన మంత్రులకు, ఇరువైపుల కార్మిక సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు శ్రీయుతులు బి. ఈశ్వర్, ఎ. రఘురాములు ఒక పత్రికా ప్రకటనలో తమ కృతజ్ఞత తెలియజేశారు.

ధన్‌బాద్‌లో సాయుధుల దాడి

ధన్‌బాద్, ఫిబ్రవరి 10: భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ వారి చాండ్‌మరి గనిపై తుపాకులు, విల్లు అమ్ములు, బేలుడు సామగ్రిగల 400 మంది మిస్సు దాడి చేశారు. దోపిడీ చేశారు. బహుసారాండ సాగించారు.

గుంపు సిబ్బంది గృహాలలో ప్రవేశించి దోచుకున్నారని పోలీసులు తెలియజేస్తున్నారు. పోలీసులు రాక ముందే వారు పరారీ అయ్యారు.

నేపాల్‌కు చైనా ఇతోధిక సహాయం

కాట్మాండూ, ఫిబ్రవరి 10: నేపాల్‌కు ఆర్థిక సాంకేతిక సహకారాన్ని యింకా విస్తరింపచేయడానికి చైనా తన సంసిద్ధతను స్పష్టంగా సూచించింది.

చైనా ప్రతినిధివర్గానికి నేపాల్ అధికారుల బృందానికి 11 రోజులు చర్చలు జరిగాయి. మొన్న సంయుక్త ప్రకటన విడుదల చేశారు. అయితే ఏ పథకంలో—ఏ ప్రాజెక్టులో చైనా సహకరిస్తుందో వివరించలేదు.

ఉభయదేశాల ఆర్థిక, సాంకేతిక సహకారం కొనసాగుతున్న తీరుపట్ల ప్రతినిధి వర్గాలవారు సంతృప్తిని వ్యక్తపరచారు.

గండకి ప్రాంతంలో ఎత్తిపోతలసాగు పథకాలను కూడా పరిశీలించినట్లు భావిస్తున్నారు.

చైనా ప్రతినిధివర్గానికి కమ్యూనిస్టేతర మంత్రి శ్రీ టోపీ అధ్యక్షతవహించారు. ఆర్థిక సహాయమంత్రి డా. జేక్‌బహదూర్‌తాపా నేపాల్ ప్రతినిధివర్గానికి అధ్యక్షత వహించారు.

చైనా బృందం జనవరి 28వ యిక్కడికి చేరింది. పోఖరా — సుర్‌ఖేత్ హైవే నిర్మాణంలో నేపాల్‌కు సహాయం చేయడానికి ఒప్పందంపై ఫిబ్రవరి 2 న సంతకాలు చేశారు.

—:o:—

నాన్-టీచింగ్ సిబ్బంది వేతనాల సమస్యలు

లేవాని, ఫిబ్రవరి 10: విద్యా సంస్థలలోని నాన్‌టీచింగ్ సిబ్బందికూడా విద్యా విషయంకంగా అంతర్భాగమేనని, అధ్యాపకులకు కలుగచేసే ప్రయోజనాలు వారికి కూడా కలుగచేయాలని శ్రీ సన్నపనేని వెంకట్రావుచెప్పారు.

ఆంధ్ర,శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు బంధ కళాశాలల నాన్‌టీచింగ్ సిబ్బంది సంఘంకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. నాన్‌టీచింగ్ సిబ్బంది సహకారం ఎంతయినా విద్యాసంస్థల లో అవసరమన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల నాన్‌టీచింగ్ సిబ్బంది సంఘ అధ్యక్షుడు శ్రీ కె. వి. నారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పి. ఎస్. విజయకర్ (బందరు) కె. త్యాగసుందరరావు (విజయవాడ), పి. సత్యనారాయణ (అమలాపురం), పి. సోమరాజు (భీమవరం), బి. సత్యనారాయణ (అనకాపల్లి), బి. గోపాల్ (మదనపల్లి) ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ ఎం. లక్ష్మీనారాయణ స్వాగతం చెప్పారు.

35 కళాశాలల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

వేతనాలు, హెచ్.ఆర్. ఎ. విషయంలో టీచింగ్ సిబ్బందితో సరిసమానంగా నాన్‌టీచింగ్ సిబ్బందిని చూడాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. స్టైపెండ్, స్టైపెండ్ అలవెన్సు కాపాడాలని కోరారు. సెలక్షను గ్రేడు అమలుపరచాలని కోరారు. (స్వ.వి.)

బలే బాలయ్య!

ప్రేక్షకులు అయ్యవారే పలుసార్లు అందించే సంస్థ అమ్మగా ఫిలింస్. "చెల్లెలి కాపురం, నేరము—శిక్ష" చిత్రాలకు ప్రజామోదమును లభించింది.

భువుడు "అబ్బమ్ముల కథ" రాశారు. ఈ చిత్రం నేటి సమాజానికి ప్రబోధాత్మకముగా వుంటూ, సంపాత వర్గంగా సాగింది.

ఈ చిత్రంలో హీరో పాత్రను బాలయ్య పోషించారు. గాంధి సిద్ధాంతాలను ఈ. వి. తుర్పు పాటించిన ధర్మమూర్తిగా బాలయ్య బలేగా నటించారు.

మనీలాలో చెవరికన్నా చిన్నపని విధంగా బాలయ్య నటించారు. కరుణరస పోషణలో దిట్ట అనిపించుకొనే విధంగా బాలయ్య పాత్ర పోషణ వున్నది.

నీతికి, నిజాయితీకి తాత్కాలికంగా అడ్డంకులు ఏర్పడినా, అంతిమ విజయం న్యాయం, ధర్మానికి దక్కుతుంది అనేది పవిత్ర ఆశయం గొన్న "అబ్బమ్ముల కథ" చిత్రం బాలయ్యకు నటుడిగా పెద్ద పేరును ఆర్జించి పెడుతుంది. ఈ చిత్రానికి డి. ఎస్. ప్రకాశరావు దర్శకుడు.

చిత్రపటం

11-2-1975 మంగళవారం

శు. సం. 1896 మాఘమాసం 22

★ మేషం: ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి స్థిరాస్తి వ్యవహారాలు జాగరూకతాయి.

★ వృషభం: వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా వుంటాయి. మీకున విషయాలను తెల్పుకొంటారు.

★ మిథునం: మీ కాలాలు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగు తుంది.

కర్కాటకం: ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ సింహం: వ్యాపారంలో సాధారణపోటీ పెరుగు తుంది. ప్రయాణాల్లో ప్రయాసకు గురి కాగలరు.

★ కన్య: వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ తుల: మీ కార్యక్రమాలు అడావిడిగా వుంటాయి. బంధుమిత్రులను కల్పుకొంటారు.

వృశ్చికం: అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు జాగరూకతాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది.

★ ధనుస్సు: మీ ఆలోచనలు ఫలిస్తాయి. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

★ మకరం: వ్యాపారంలో నూతనపథకాలు లభిస్తాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ కుంభం: సాహసముతో కూడిన వ్యవహారాల్లో విజ్ఞం తగలదు. ప్రయాణాల్లో శ్రమ కలుగు తుంది.

★ మీనం: రావలసినడబ్బు సమయానికి అందుతుంది. మీకున విషయాలను తెల్పుకొంటారు.

-మహేష్

సంక్షిప్త వార్తలు

ఖమ్మం

ఖమ్మం పట్టణ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో యిటీవల జంబుమన్‌తరిక్క—ఎ ఉర్దూశాఖ సజ్జాన ఉర్దూ కవిసమ్మేళన జరిగింది. శ్రీ పిరాలాల్‌మోరియా అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అబ్దుల్‌ఖాదర్‌ఫిదాస్వాగతం చెప్పారు.

స్థానిక కవులు శ్రీయుతులు సికిందర్ మొహిసిన్, షేక్‌అహమ్మదుసేఖ్, మొయిన్‌ఖాన్‌డర్మేషి, షేక్‌మహబూబ్‌అలీ, షాహన్ స్వీయ కవితల చదివారు. తెలుగులో శ్రీ కొరిపాక మధుసూదనరావు, శ్రీ పుల్లాధోల్ల వెంకటేశ్వర్లు, స్వీయ కవితలు పఠించారు.

కార్యదర్శి శ్రీ షేక్‌అహ్మద్ వందన సమర్పణ చేశారు.

నిడుదవోలు

పాల్వాలు నిడుదవోలు విద్యార్థులు విద్యార్థినుల సంస్కృత పాఠశాలలో సమావేశాలు అభినందనల విద్యాధికారి పరిపాలనాధికారి ఈ దేవుడు కార్యనిర్వాహక ఇంజినీరుగా మిన్నుకుమ్మారు.

శ్రీ జి. సాంబశివరావు అధ్యక్షులు పి. గణేష్, కుమారి జి. ఉమామహేశ్వరి, ఉపాధ్యక్షులు : కె. సుధాకర్, కార్యదర్శి : వి. సుబ్రహ్మణ్యం, పి. చంద్రశేఖరరావు, సహాయ కార్యదర్శులు : ఎ. వెంకటరావు, కోశాధికారి : ఎన్. శ్రీనివాసమూర్తి సంఘటనా కార్యదర్శి.

పోలవరం

బందరు పంచాయితి సమితిలోని పోలవరంలో మహిళలకు దుస్తుల తయారీశిక్షణ కేంద్రాన్ని సమితి అధ్యక్షులు శ్రీ బి. వి. నందనరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ కేంద్రం సంవత్సరం పనిచేస్తుంది.

బి. డి. వో. శ్రీ దశరథరామయ్య, బి. ఎ. ఎ. పి. ఆర్. ఒ. శ్రీ వెంకటరత్నం, శ్రీమతి పి. శీలావతి ప్రసంగించారు.

ఈ 23 న కాశ్మీర్‌లో అబ్దుల్లా అధికారస్వీకారం: బేగ్ సూచన

శ్రీనగర్, ఫిబ్రవరి 10: కాశ్మీర్ భవితవ్యంపై కేంద్రంతో కుదుర్చుకున్న ఆవగాహనలో భాగంగా షేక్‌అబ్దుల్లా ఫిబ్రవరి 23న గాని, 24 న గాని అధికారాన్ని స్వీకరించవచ్చు.

ప్లెబిసైట్‌ఫ్రంట్ అధ్యక్షుడు మీర్జా అఫ్జల్ బేగ్ నిన్న ఇక్కడ ఈ విషయం సూచించారు. జమ్ము కాశ్మీర్‌లో అధికారం బదిలీ చేయడానికి ఈ తేదీలు నిర్ణయించబడి నవిగా ఆయనను ప్రశ్నించడం జరిగింది.

"నేను అతిగా మాట్లాడుతున్నప్పటికీ అధికారం బదిలీ నిర్ణయించబడిన పనుయం విషయంలో పత్రికలలో జరుగుతున్న ఊహాగానాలను ఖండించబోను"అని శ్రీ బేగ్ అన్నారు.

రెండు రోజులపాటు కొనసాగనున్న తమ పార్టీ కార్యకర్త సమావేశానికి హాజరయ్యేందుకు ఫిబ్రవరి 16వ తేదీన తాము జమ్ము వెళుతున్నామనీ, షేక్‌అబ్దుల్లాతకోసం 23వ తేదీవరకు అక్కడ వుంటామనీ ఆయన తెల్పారు.

"మారిన పరిణామాలను పార్టీ కార్యకర్తలకు వివరించేందుకు మంగళవారం నుంచి మూడు రోజులపాటు కాశ్మీర్ లోయలో జిల్లా ముఖ్యపట్టణాలను సందర్శించగలమని శ్రీ బేగ్ చెప్పారు.

పలువురు పార్టీ కార్యకర్తలు నిన్న శ్రీ బేగ్‌ను ఫ్రంట్ ప్రధాన కార్యాలయంలో కలుసుకున్నారు. ఆయన తమపార్టీలోని సీనియర్ సహచరులతో కూడా సమాలోచనలు జరిపారు.

బీహార్ శాసనసభ సమావేశం వాయిదా వేయాలి

పాట్నా, ఫిబ్రవరి 10: బీహార్ శాసనసభ కాంగ్రెసు పార్టీలో నాయకత్వం మార్పులు కావాలనేవారి సారథ్యసంఘం సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. నాయకత్వం సమస్య తేలే వరకు బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేయాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గాన్ని తంతి ద్వారా కోరడానికి నిర్ణయించారు.

శాసన సభ్యుడు శ్రీ రోజోసింగ్ యింటి దగ్గర సమావేశం జరిగింది. శ్రీ కేదార్ పాండే, శ్రీ జగన్నాథమిశ్రా వర్గీయులు నేడు లేదు, సమావేశాలు జరుపుతారని శాసన సభ్యుడు శ్రీ జి. ఎస్. చేజె చెప్పారు.

శాసనసభ్యుడు శత్రుఘ్నశరణ్‌సింగ్ అధ్యక్షత వహించారు. పటిష్ఠమైన పరిపాలన కోసం నాయకత్వంలో మార్పు కావాలని పెక్కుమంది సభ్యులు గట్టిగా కోరారు.

పోలీసు వ్యాను నుండి ఉగ్రవాదుల పరారీ

అగర్తలా, ఫిబ్రవరి 10: ఫిబ్రవరి 9వ తేదీన పోలీసు వ్యాను నుండి విచారణలోఉన్న తొమ్మిదిమంది కైదీలు పరారయినారు. వారిలో అయిదుగురు ఉగ్రవాదులు యింకా దొరకలేదు.

మిగిలిన నలుగురు మామూలు కైదీలు. వీరిలో ఇద్దరిని తిరిగి అరెస్టు చేశారు. ఒకరు లొంగిపోయారు. మరొకరిని యింకా పట్టుకోవలసి ఉంది.

యువజనుల బృందం పోలీసు వ్యానుకు ఆ రోజున సైకిళ్ళు అడ్డంగా ఉంచింది. దుండకులు రివాల్వర్‌లు చూపి పోలీసులను బెదరించారట. కైదీలు పరారీ కావడానికి అవకాశం కల్పించారు.

భారతీయ ఎయిర్‌లైన్సులకు చెందిన ఒక ఉద్యోగిని యీ సందర్భంలో పోలీసులు గత రాత్రి యిక్కడ అరెస్టు చేశారు.

వడ్డిస్తున్నారు! రండ్రా!!

అసలోగానే వడ్డింపులు అయిపోయాయి! అదేమిటో పాతనమ్మకాలన్నీ ఈ రోజుల్లో అన్నిటలాగే విలువ లేకుండా పోతాయో ఏమో కర్మ! వడ్డించేవాడు మనవాడయితే కడ పంక్తి అయినా ఫరవాలేదనేవారు. ఇప్పుడా రోజులు పోయినట్టున్నాయి—మనవాడి అయితే మరీ జాగ్రత్తగా మన ప్రయత్న లోపం రాకుండా చూసుకోవాలి. ఈ ఏడు పద్మశ్రీల లిస్టు చూడండి. గట్టిగా చూస్తే— తెలుగువాడి కన్నాయనే జరిగినట్లు కనిపించడంలేదూ? ఎందరెందరికో వస్తుందని ఎదురుచూశాం. వచ్చేసిందనుకంత ధీమాగా ఉన్నవాళ్లు కూడా లేకపోలేదు. పైగా, పోయినసారి నాకిచ్చిన పద్మశ్రీ బాగా లేదు. ఈసారేనా భూషణ్‌ల లిస్టులో వేయించాలని ఆత్రపడ్డ వాళ్ళూ లేకపోలేదు. కాని ఏం లాభం! మనవాళ్లంతా నోచ

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు - వేలం నోటీసు

పనికిరాని మోటారు వాహనములు —ఫార్గో సిక్—అన్—వాన్ APO 570మరియు విల్లిస్ జీప్ APV 5152 మరియు 45 గాలన్ల కెపాసిటీ గల ఖాళీ ఆయిలు సీసాలు— బహిరంగ వేలములో యథాతథస్థితిలో సూపరింటెండింగ్ ఇంజినీర్, టి. ఎల్. సి. సర్కిల్ మింట్‌కాంపౌండ్, హైదరాబాద్—4 వారిచే లేక వారిచే నియమింపబడిన వారి ప్రతినిధులచే క్రమంగా తేది 13—3—75 మరియు 15—3—75 తేదీలలో విక్రయింపబడును.

అమ్మకమునకు సంబంధించిన పూర్తి వివరములు, నిబంధనలును ఉచితంగా కోరిన వారికి పోస్టుద్వారా లేదా ఇద్దరిన సూపరింటెండింగ్ ఇంజినీర్ వారి ఆఫీసు, టి.ఎల్ సి, మింట్‌కాంపౌండ్, హైదరాబాద్—500004 నందు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌వారి ఆఫీసు టి ఎల్ సి, ప్రకాశ్‌నగర్, రాజమండ్రి—3 నందు ఏ పని రోజులోనైనను ఉ: 10—30 నుండి సా: 5 గంటల వరకు జారీ చేయుదురు.

అమ్మకము/వేలం పాటకు సంబంధించి తంతిమూలకంగా వచ్చేఆహ్వానములు అంగీకరించబడవు.

Grams : " SETLICON" కె. వి. రంగయ్య,
Phone: 32017&36509. సూపరింటెండింగ్ ఇంజినీర్, టి.ఎల్.సి.సర్కిల్, హైదరాబాద్

భారత ప్రభుత్వము

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్ - సివిల్ ఇంజినీరింగ్ డివిజన్

Tender Notice No. CED/CNE/134 of 74-75 Dt 1-2-75

శ్రీహరికోట రేంజ్, శ్రీహరికోట (వయా) సూళ్ళూరుపేట, నెల్లూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్‌నందు ఈ క్రింద వివరించిన పనులను నిర్వహించుటకు యోగ్యమైన పనులనూ, ఇచే ప్రమాణంలోగల పనులను నిర్వహించిన, అనుభవం గల కంట్రాక్టర్ల నుండి భారత ప్రెసిడెంటు తరపున సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నది.

వరుస నెంబరు	పని వివరములు	సుమారు విలువ	ధరావతు	టెండరు డాకుమెంటు వెల
1.	శ్రీహరికోటవద్ద SVL3 కాంప్లెక్స్ కొరకు భవనముల నిర్మాణము(సివిల్ మరియు ఇంటర్నల్ పి.హెచ్. పని)	రు. 40లక్షలు	రు 20,000	రు 100 + సేల్స్‌టాక్స్

గమనిక:— టెండర్లు లేదా స్వేచ్ఛనుసరించి పనిలో ఏ ఒక భాగమునకైనను లేక అన్ని భాగములకు టెండరు పంపవచ్చును. అయితే ప్రతియొక భాగమును వేర్వేరు టెండర్లకు యిచ్చుటకు లేక అన్ని భాగములను ఒకే టెండరుకు యిచ్చుటకు ఈ శాఖ హక్కు కలిగియున్నది.

నిబంధనలు, టెండరు డాకుమెంట్లను, ఈ క్రింది సంతకపు దారుని ఆఫీసు నుండి తేది 14—2—75 నుండి 25—3—75 వరకు ఏ పని రోజులోనైనను ఉ. 10 నుండి సా 4 గంటలలోపు నిర్ణీత రుసుం చెల్లించి పొందవచ్చును. ఆసక్తిగల టెండరర్లు టెండరు డాకుమెంట్లకోసం దరఖాస్తుచేసే టప్పుడు పై తరహా పనులను నిర్వహించుటలో తమకుగల సాంకేతిక, నిర్వహణ సామర్థ్యాన్ని తెలియజేసే బుజువుపత్రాలను దాఖలు చేయవలెను.

టెండర్లను కన్‌స్ట్రక్షన్ ఇంజినీర్, సివిల్ ఇంజినీరింగ్ డివిజన్, డిపార్టుమెంటు ఆఫ్‌స్పేస్ 6వ అంతస్తు, శాస్త్రిభవన్, 35 హాడోస్ రోడ్, మద్రాసు—600006 వారు 29—3—75 మ. 2—30 గంటల వరకు స్వీకరించి అదే రోజు మ. 3 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షంలో తెరవబడును.

టెండరు డాకుమెంట్లలో తెలియ పర్చిన విధంగా ధరావతు టెండరుతోబాటుచెల్లించ వలెను ధరావతు జతపర్చని టెండర్లు నిరాకరించబడును.

కన్‌స్ట్రక్షన్ ఇంజినీర్.

పశ్చిమాసియాకు మళ్ళీ కిసింజర్ ప్రయాణం

వాషింగ్టన్, ఫిబ్రవరి 10 : అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీకిసింజర్ మళ్లీ పశ్చిమాసియా సర్వటనకు బయల్దేరి వెడుతున్నారు. ఇజ్రేల్, ఈజిప్టుల మధ్య కొత్త ఒప్పందాన్ని సాధించడానికి అవకాశాలు తెలిసినం ఉన్నాయని ఆయన విశ్వసిస్తున్నారు. ఆయన మొదట గ్రీస్‌లో వెడతారు.

సోవియట్‌యూనియన్ గత ఆదివారాలలోను ఈజిప్టును ఆయుధాల సరఫరాను పునః ప్రారంభించినదని వాషింగ్టన్ పోస్టులో నిన్న ఒక వార్త వెలువడిన సమయంలో డాక్టర్ కిసింజర్ ప్రయాణం రద్దుచేసింది.

డిసెంబర్ 1—15 తేదీల మధ్యకాలంలో అలెగ్జాండ్రియా రేవులో సోవియట్ ఆయుధాల దిగుమతి ప్రారంభమయినట్లు పాశ్చాత్య దౌత్య వర్గాలు, తూర్పు దరోపా వర్గాలు, ఆరబ్ వర్గాలు చెప్పినట్లు, వాషింగ్టన్ పోస్టు వెల్లడించింది. ఈ దిగుమతి కొనసాగుతోందని కూడా ఆ పత్రిక వ్రాసింది.

డాక్టర్ కిసింజర్ తన ప్రస్తుత యాత్రలో ఇజ్రేల్‌కు రెండుసార్లు, ఈజిప్టు, సిరియా, జోర్డాన్, సౌదీఅరేబియాలకు ఒకసారి వెడతారు. జెనీవాలో సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీగ్రోమికోను కూడా కలుసుకొంటారు.

ఈ యాత్రవల్ల పూర్తి ఫలితాలు ఆశించబోవని, వారివారి అభిప్రాయాలను తెలుసుకొని ఇక్కడకు తిరిగివచ్చి అమెరికా ప్రభుత్వ వైఖరిని నిర్ణయించుకొని మరలా పశ్చిమాసియాకు వెళ్లి సంప్రతింపులను పూర్తి చేసుకోగలనని డాక్టర్ కిసింజర్ అన్నారు.

ఈ చర్చలు విఫలమయినట్లయితే జెనీవా మహా సభను తిరిగి సమావేశ పరుస్తారా అని అడుగగా తన యాత్ర విఫలం కాగలదని తాను అనుకోవడంలేదని ఆయన అన్నారు. కాగా తాను అనుసరిస్తున్న దళలవారీ వైఖరికి జెనీవా సభ ప్రత్యామ్నాయంగా తాను భావించడం లేదన్నారు. అయితే ఏదో ఒక సమయంలో జెనీవా సభను పునఃసమావేశ పరచవలసి ఉన్నదని తాను ఎల్లప్పుడూ చెబుతూనే వస్తున్నానన్నారు.

ఈజిప్ట్ ప్రతిపాదన

కయిరో, ఫిబ్రవరి 10: పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు సంబంధించిన షరతులు విషయంలో ఈజిప్టు వైఖరి యిప్పుడు మరింత దృఢమయినదిగా రూపొందింది.

పాలస్తీనా విషయం గురించి 1947లో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఆమోదించిన తీర్మానం ప్రాతిపదికగా, ఇజ్రేల్ తాను ఆక్రమించుకొన్న అరబ్ భూభాగాల నుంచి పైదలగాలని ఈజిప్టు కోరుతోంది. ఈ విషయాన్ని అల్‌అహ్రామ్ పత్రిక వేసిన తెలియ చేసింది.

పశ్చిమాసియాకై జెనీవాలో జరిగే శాంతి సదస్సుకు సంబంధించి ఈజిప్టు భావించడానికి కారణం పై అంశమేనని పత్రిక పేర్కొన్నది.

1948లో అరబ్బులతో యుద్ధంతర్వాత ఇజ్రేల్ ఆక్రమించుకొన్న భూభాగంకన్నా చాలా తక్కువ పరిమాణంలో భూభాగాన్ని 1947 నుంచి తీర్మానం ద్వారా ఇజ్రేల్‌కు బదలాయించడం జరిగింది.

సినాయ్ ద్వీపకల్పం నుంచి ఇజ్రేల్ పాక్షికంగా ఉపసంహరించుకోడానికి వీలుకల్పించే ఒప్పందం అవకాశాల గురించి పరిశీలన జరిగే నిమిత్తం ఇక రెండు రోజుల్లో అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ వస్తున్నారనగా ఈజిప్ట్ కొత్త వైఖరి వ్యక్తమయింది. ఈజిప్టు తన ప్రతిపాదనను వాషింగ్టన్‌లకు సమితి ప్రధాన కార్యదర్శికి సంపించినదని అల్‌అహ్రామ్ తెలియ జేసింది.

ఇథియోపియా ప్రభుత్వానికి గెరిల్లాలకు మధ్య చర్చలు?

ఖార్టూమ్, ఫిబ్రవరి 10: ఇథియోపియా లోని ఎరిట్రియా ప్రాంత నాయకులు దిబ్బి యిక్కడకు వచ్చారు. ఎరిట్రియన్ సమస్యకు ఒక పరిష్కారాన్ని కనుగొనే నిమిత్తం చర్చలు జరుగుతాయని సంప్రతింపులు ప్రారంభించడానికి ఇథియోపియా సైనిక ప్రభుత్వ ప్రతినిధివర్గం కూడా త్వరలో ఇక్కడకు రాగలదని పూర్తిగానాలు జరుగుతున్నాయి.

ఇథియోపియా సైనిక ప్రభుత్వాధినేతలకు రాజీ ప్రతిపాదనలను సమర్పించడానికి సూడాన్ విదేశాంగ మంత్రి గమాల్ మహ్మద్ అహ్మద్ ఆడిస్‌అబాబా వెళ్లారు.

ఎరిట్రియాలో కాల్పులు విరమణ జరగాలని, సంప్రతింపులు ప్రారంభం కావాలని సూడాన్ అధ్యక్షుడు గఫార్ నీమెరీ చేసిన విజ్ఞప్తికి అటు ఇథియోపియా ప్రభుత్వం నుంచి, అటు ఎరిట్రియన్ నాయకుల నుంచి అనుకూలమయిన సమాధానం వెంటనే అభించినదని సూడాన్ అధికార వార్తాసంస్థ పేర్కొన్నది.

ఇథియోపియా రేవులకు వెళ్లే మార్గాల దిగ్బంధం : గెరిల్లాల చర్య

ఆడిస్‌అబాబా, ఫిబ్రవరి 10: ఇథియోపియా రేవు పట్టణాలనుంచి దేశంలోని యితర ప్రాంతాలకు పోయే రహదారులను ఎరిట్రియన్ వేర్పాటు వాదులు దిగ్బంధం చేయడంతో ఇథియోపియా సాయుధ దళాలకు చమురు సరఫరా బంద్ అయిపోయింది.

అతి కీలకమయిన అస్సాబ్ రేవుకు పశ్చిమంగా 140 కిలో మీటర్లలో వున్న పెద్ద వంతెనను గెరిల్లాలు పేల్చి వేశారని విశ్వసనీయంగా తెలియవచ్చింది. దేశంలోని కేంద్ర, తూర్పు ప్రాంతాలకు అవసరమయిన చమురు, ఇతర పెట్రోలియం ఉత్పత్తులు అస్సాబ్ లోని చమురు శుద్ధి కర్మాగారం నుంచే సరఫరా అవుతాయి. ప్రభుత్వ దళాల వినియోగం కోసం ఉద్దేశించిన రెండు పెట్రోల టాంకర్లను గెరిల్లాలు, అటకాయించి స్వాధీనపరచుకొన్నారు.

గెరిల్లా స్ట్రీం స్థావరాలపై విమాన దాడులు జరిపే కార్యక్రమాన్ని ఇథియోపియా ప్రభుత్వం చమురు సరఫరాలేని కారణంగా — దాదాపు నిలిపివేయవలసి వచ్చింది. అస్సాబ్— ఆడిస్‌అబాబా రహదారిని ప్రభుత్వ దళాలు పునరుద్ధరించలేక పోయినట్లయితే మోటారు శకటాలు, టాంకులు మొదలయినవి ఆసక్తి కాలంలోనే ఎక్కడికక్కడ ఆగి పోవచ్చునని పాశ్చాత్య సైనిక నిపుణులు చెబుతున్నారు.

ఎరిట్రియాలో ఎనిమిది రోజుల క్రితం ప్రభుత్వ దళాలు గెరిల్లాలను పోరాటం ప్రారంభమయినప్పటినుంచి యిప్పటివరకు కనీసం 160 మంది మరణించారు.

సూడాన్ అధ్యక్షుని విజ్ఞప్తిని పురస్కరించుకొని ఎరిట్రియా రాజధాని అస్మారులో కాల్పులు విరమణ జరిగినట్లు దౌత్య వర్గాల వారు చెబుతున్నారు.

అనకాపల్లికాలేజీ విద్యార్థుల సమ్మె విరమణ: విద్యామంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఈ వేళ శాసనసభలో ప్రశ్నోత్తరాల అనంతరం అనకాపలి కళాశాల విద్యార్థులు సమ్మెను విరమించారని చెప్పారు. పాతిక మంది విద్యార్థులను మళ్లీ ప్రధానాధ్యాపకులు చేర్చుకొన్నారనీ, మరో అయిదుగురు విద్యార్థులను తల్లిదండ్రులిచ్చే పత్రపరత్న పూచీపై చేర్చుకొంటారనీ చెప్పారు. విద్యార్థి సంఘ ఎన్నికలలో వచ్చిన తగాదా, స్థానికులూ పై వారూ అనేదిగా పరిణమించి రాజకీయ కార్యకలాపాల్లో ఎక్కువ ఆసక్తి చూపుతున్నారనీ ప్రధాన అధ్యాపకులు, కొందరికి చేరే చోట చదువుకో వెళ్లి పొమ్మనటంతో, అల్లరి వచ్చినదనీ మంత్రి అన్నారు.

ఇవ్వేళ మధ్యాహ్నం రిజిస్ట్రార్, కలెక్టరు, ప్రధాన అధ్యాపకులూ సమావేశమయి,పూర్తిగా తగాదాను పరిష్కారం చేస్తున్నారన్నారు

శ్రీ పి వెంకటరమణ, శ్రీ వోంకార్, శ్రీ పాలవెల్లి, శ్రీ సత్యనారాయణరాజు ప్రభృతులు విద్యార్థుల ఇబ్బందులను పాలకవర్గ నిర్ణయాన్ని గుర్చి ప్రభుత్వ చర్యను వివరించమని కోరారు.

ప్రకటన

కుట్టువని స్వబోధిని
రకరకాల దుస్తులు స్వయంగా నత్తిరించడానికి, కుట్టడానికి నేర్చుకొనవచ్చును. అనేక చిత్రపటములతో వివరించబడినది. పోస్టుఖర్చు లతో రు. 6—50 MEENA & Co. Post Box No. 297, Madras-1.

గుడిపూడి గ్రామ పంచాయితీ

వేలంపాట నోటీసు

గుంటూరు జిల్లా, నర్సరావుపల్లి తాలూకా, గుడిపూడి గ్రామ పంచాయతీకి చెందిన అమరాజచెర్వులో గల తుమ్మచెట్లు, సుమారు 100 చెట్లు చీడతెగులు సంక్రమించి పూర్తిగా ఎండిపోయినవి. పైరు తుమ్మచెట్లు, కొట్టుకొని సొమ్ముకు పబ్లికువేలంపాట సమితి ఎదుటనే పాటశాలవద్ద 20—2—75 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరుపబడును. పాటలో పాల్గొనదలచినవారు రు 150—00లు డిపాజిటు చేసి పాటపాడవలయును. పాటషరతులు వగైరా పాటశాలందు తెలియపరచబడును షరతుల వివరములు కావలసినవారు సర్పంచ్ గారి నుండి తెలుసుకొనవచ్చును.

దుగ్గెంపూడి చలమారెడ్డి.
28—1—75. సర్ పంచ్.

ఎస్టేట్ అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టులో

తూర్పుగోదావరిజిల్లా, రాజమండ్రి

I.A. Nos. 80 & 81 of 1974
T O P. S. R. Nos 2834 & 28 8/74

Between :
ఎం. ఎం. కె. అప్పారావు వాది (క్రెడిటార్)
and
ఆర్.వి.ఎం. రామ్‌రతన్‌రావు ... ప్రతివాది (లాండ్ హోల్డర్)

నోటీసు

ముఖ్యమైన ఒ. పి. లు దాఖలు చేయుటలో గల జాప్యాన్ని విచారించే నిమిత్తము పై రెండు పిటిషనులు 21.2.1975 న విచారించబడును. ఆసక్తిగల వ్యక్తులు ఆ రోజున హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును.

వి వి రమణమూర్తి,
వాది తరపు అడ్వొకేటు.

ఎస్టేట్ అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టులో

తూర్పుగోదావరిజిల్లా, రాజమండ్రి

T.O.P. Nos. 19 & 20 of 74

Between :—
ఎం.ఎం.కె. అప్పారావు.... వాది (క్రెడిటార్)
and
ఆర్. వి. ఎం. రామ్‌రతన్‌రావు....ప్రతివాది (లాండ్‌హోల్డర్)

నోటీసు

పిఠాపురం ఎస్టేటుకు సంబంధించిన అదనపు సైనల్ కాంపెన్‌సేషన్ మరియు డిఫిసెయిట్ ఇంటీరియం పేమెంట్లు వగైరాలను అనుమతించేందుకు పై రెండు పిటిషనులు తేది 21—2—75న విచారించబడును. ఆసక్తిగల వ్యక్తులు ఆ రోజున హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును.

వి వి రమణమూర్తి,
వాది తరపు అడ్వొకేటు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్

మార్కెటింగ్ డివిజన్

INDIANOIL

150-ఎ, మౌంట్‌రోడ్, మద్రాసు—600002.

ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్

ఈ క్రింద తెలియజేసిన పనులకు సీల్డు టెండర్లు కోరడమైనది

టెండరు నెం	పనివివరములు	ధరావతు విలువ	మొత్తం	టెండరుడాకు మెంట్లవెల	గడువు తేది
ENG:D:48/74—75	విజయవాడ సమీపంలో తాడేపల్లి వద్దగల మా డిపోలో పుట్టుపంటి వైల్డ్ స్టీయి, పాత స్ట్రక్చరల్స్, స్క్రాపులు,పిట్టింగులు ఏ సి లేకులు, ఎలెక్ట్రికల్ బటమలువగైరా యథాతథస్థితిలో విక్రయించబడును.	రు. 500/-	1 నెల	రు. 20/-	7—3—75
ENG:I:49/74—75	కొచ్చిన్‌లో మూలింగ్టన్ బిలాండ్ ఇన్‌స్టలేషన్‌వద్ద గల 70' వ్యాసం, 35ఎ.ఎర్త్‌గంఎంఎస్ వర్టికల్‌ఆయిల్ స్టోరేజిటాంకులకదానికివిక్రోటింగ్	1000/-	1½ నెలలు	15/-	5—3—75

టెండరు డాకుమెంట్లు (ఇతరులకు మార్చుకొన కూడదు) ప్రతి టెండరుకు పైనతెలిపిన టెండరు సెట్టు ఖరీదును (తిరిగి యివ్వబడదు) 17—2—75 నుండి సగటున లేక మని ఆర్డరు ద్వారా మాత్రమే చెల్లించి (సామాన్యపని రోజులలో మ 2—30 గం.లోపు, శని వారములో 12.00 గంటలోపు) పై కార్యాలయంనుండి పొందవచ్చును. టెండర్లు మాకు తెలిపిన గడువు తేదీలో మ. 3 గంటలలోపు అందవలెను. అవి అటు తర్వాత వెంటనే హాజరైన టెండరర్లసమక్షంలో తెరువబడును

CIL-211 TEL

సైథియాన్ 50% ఇసి—సురక్షితమైన, సర్వతోముఖమైన, అనేక రకాల పంటలను, కూరగాయలను, పండ్లను, వండలకొలది కీటకములనుండి మరియు వాటికి సంబంధించిన తెగుళ్ళనుండి మరియు పాడిపశువులు, కోళ్ళు మొదలగు వాటికి సంబంధించిన తెగుళ్ళనుండి రక్షించే కీటకనాశని



సైథియాన్ 50% ఇసి చాలా రకాల కీటకములను ఇంకా వాటికి సంబంధించిన తెగుళ్ళను అరికట్టుతుంది.
అన్నిరకాల పంటలను రక్షిస్తుంది.
సైథియాన్ 50% ఇసి శక్తివంతము, గుణవంతము, సురక్షితమైనది.
నయనమిడ్—వ్యవసాయ రసాయనాల రంగంలో ప్రపంచప్రసిద్ధిచెందిన పేరు

CYANAMID

నయనమిడ్ వారి సైథియాన్ వారండి

వ్యవసాయ విభాగం
నయనమిడ్ ఇండియా లిమిటెడ్
పో. బా. బాక్స్ 9109, బొంబాయి 400 025
* రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్ ఆఫ్ అమెరికన్ నయనమిడ్ కం., న్యూ. జె. యు.ఎస్ ఎ.
స్టాకిస్టులు : (1) ఇన్‌షెఫ్ ఏజెన్సీస్, 3-5-822, హైదర్‌గూడ, హైదరాబాద్-1 ఫోన్ : 36651, గ్రాము: Nitrogen,
(2) రామ్‌మోహన్ ఎంటర్‌ప్రైజెస్, పోస్టుబాక్స్ నెం. 384, ఏలూరురోడ్, విజయవాడ-2, ఫోన్: 76557, గ్రాము: Efficient, Telex 243

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల విభాగము - రహదార్ల భవనముల శాఖ

ఫోన్ నెం. 863, తంతి : సూపరింటెండెంటు—రోడ్సు బిల్డ్సు

సూపరింటెండింగ్ ఇంజినీయరు, రహదార్లు భవనముల శాఖవారి కార్యాలయము, కర్నూలు—2.

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కనపరచిన పనులకు "అల్‌సవ్" కంట్రాక్టు పద్ధతిపైన సూపరింటెండింగ్ ఇంజినీయరు రహదారులు భవనముల శాఖ "బి" క్యాంపు కర్నూలు వారిచే సీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ ప్రజాపనుల శాఖలో, తదనుగుణమయిన తరగతులలో నమోదు చేయించుకొనబడిన కాంట్రాక్టర్ల మరియు పేరు పొందిన కంపెనీల వద్ద నుండి క్రింద 7వ కాలములో కనపరచిన కంట్రాక్టర్ల నుండి 15—3—75వ తారీఖున సాయంత్రము 3—00 గంటల వరకు (హిందూదేశ కాలమానము ప్రకారము) తీసుకొనబడును. అదేరోజున 3—30 గంటలకు సూపరింటెండింగ్ ఇంజినీయరు వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేతగాని తెరువబడును.

వరుస నెంబరు	పని పేరు	ప్రధాన ధరావత్తు సొమ్ము	ధరావత్తు సొమ్ము చెల్లించవలసిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీరువివరములు	టెండరు షెడ్యూల్సు వెల అమ్మకపుపన్నుతో సహా	పనిపూర్తి చేయుటకు నిర్ణయ కాలము	పనికిటెండరు పెట్టుటకు అర్హులయిన కంట్రాక్టర్లు,తరగతి
1	2	3	4	5	6	7
1.	కదిరి హిందుపురం రహదారి కి.మీ. 50/0 నుండి59/0 వరకు అత్యవసరమరమ్మత్తులు చెయుట.	రూ 5250	ఎగ్జిక్యూటివ్‌ఇంజినీయరు(ఆర్&బి) అనంతపురం	రూ—పై 52—13	6 నెలలు	మొదటి తరగతి మరియు పైబడిన తరగతుల కంట్రాక్టర్లు మరియు సంబంధిత పనులు చేసినట్లు రుజువు చూపగలవారు
2	—డిటో—కి.మీ. 36/0నుండి 45/0 వరకు —డిటో—	5500	—డిటో—	52—13	6 నెలలు	
3	జెనారల్‌కోస్ కావిరి రహదారి కర్నూలుజెంగు ఖూరు సెక్షను445/8కి.మీ.నుండి458/0 కి మీ. వరకు బి. టి. రెన్యూవల్ కోట్ (సింగిల్ కోట్ రెన్యూవల్) చేయుట.	4000	ఎగ్జిక్యూటివ్‌ఇంజినీయరు జాతీయ రహదారులండివిజన్, గుంటూరు	52—13	9 నెలలు	
4	చిత్తూరు కర్నూలు రోడ్డు కి.మీ.293/4 +162మీ నుండి కి.మీ. 297/2 వరకు బి. టి. వేరింగ్‌కోటు చేయుట ప్రత్యేక మరమత్తులు.	4000	ఎగ్జిక్యూటివ్‌ఇంజినీయరుఆర్&బి) నంద్యాల	52—13	6 నెలలు	
5.	నెల్లూరు బళ్ళారి దాంబేరోడ్డు కి.మీ.229/0 నుండి కి.మీ. 234/0 వరకు ప్రత్యేక మరామత్తులు.	8000	—డిటో—	52—13	6 నెలలు	
6.	—డిటో—కి.మీ. 222/0 నుండి కి.మీ. 229/0 వరకు	8000	—డిటో—	52—13	6 నెలలు	
7.	పెంచికలపాడు—గూడూరు ఎమ్మిగనూరు రోడ్డు కి.మీ. 19/2 నుంచి 25/2వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట.	6100	ఎగ్జిక్యూటివ్‌ఇంజినీయరు(ఆర్&బి) కర్నూలు	52—13	6 నెలలు	
8.	—డిటో—కి.మీ. 25/2 నుంచి కి.మీ. 30/5 వరకు.	7500	—డిటో—	52—13	6 నెలలు	

1. టెండరు షెడ్యూల్సు కొరకు పంపబడ్డ దరఖాస్తులను 5వ కాలములో ఉదహరించిన అడ్రసు పనులకు సంబంధించిన పైకము టెండరు షెడ్యూల్సు కొరకు గాను 4వ కాలములో కనపరచిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీయరు వారి ఖాతాకు 882 ప్రజా పనుల రెమిటెన్సు III "ఎదర్ రెమిటెన్సు" జమలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ట్రెజరీలో జమకట్టి సదరు చలాన వారి దరఖాస్తులో తప్పక జతపరచవలెను. 4వ కాలములో కనపరచిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీయరు సేరుమీద జమకట్టబడిన డ్రాఫ్టు డిమాండు డ్రాఫ్టులు, పోస్టల్ ఆర్డర్లు, కూడ టెండరు షెడ్యూలు ఖరీదు నిమిత్తము అంగీకరించబడును. కాల్ డిపాజిట్లు కాని మరి ఏ ఇతరమైన డిపాజిట్లుగాని అంగీకరించబడవు. ఏ పరిస్థితులలోనూ ఒకసారి చెల్లించిన టెండరు షెడ్యూల్సు పైకము వాపసు చేయబడదు.

2. పై పదహరించిన రీతిగా దరఖాస్తులు టెండరు షెడ్యూల్సు కొరకుగాను 1—3—75వ తారీఖున సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడుదు. పై తరువాత వచ్చిన దరఖాస్తులు గమనించబడవు.

3. అర్హతగల దరఖాస్తు దారులకు 7—3—75వ తారీఖు నుండి 10—3—75వ తారీఖు వరకు ఆఫీసు పనిచేయు కాలములో టెండరు షెడ్యూలు ఇవ్వబడును. టెండరు షెడ్యూలు పోస్టులో పంపగోరువారు దరఖాస్తుదారులు తమ దరఖాస్తులతో 25సెం.మీ. × 40 సెం. మీ. పైన స్వంత చిరునామాతో తగినంత తపాలబిళ్లలు అంటించిన కవరును జతపరచవలయును. తపాలా ద్వారా పంపిన టెండరు షెడ్యూల్సు చేరకపోవుటకుగాని, ఆలస్యముగా చేరుటగాని సూపరింటెండింగ్ ఇంజినీయరు బాధ్యులు కారు.

4. 3వ కాలములో కనపరచిన ప్రధాన ధరావత్తు సొమ్ము "843 సివిల్ డిపాజిట్స్— I రెవిన్యూ డిపాజిట్స్"కు అడ్రసు పనుల రెమిటెన్సు 4వ కాలములో పైన ఉదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీయరువారి ఖాతాకు జమకట్టవలయును. డ్రాఫ్టు డిమాండు డ్రాఫ్టులు కూడా అంగీకరించబడును. చెక్కులు గాని మరి ఏ ఇతర డ్రాఫ్టులుగాని అంగీకరించబడవు. ప్రధాన ధరావత్తు మొత్తములో 2/5వ భాగము బ్యాంకు గ్యారంటీ యిచ్చి, మిగిలిన మొత్తమునకు, చలానా పద్ధతిలో జతపరచివచ్చిన అంగీకరించబడును.

5. ఆలస్యముగాకాని, ప్రధాన ధరావత్తు లేకుండా కాని సమర్పించబడిన టెండరులు అర్హతముగా నిరాకరించబడును.

6. సూపరింటెండింగ్ ఇంజినీయరు ప్రజా పనుల రహదార్లు, భవనముల శాఖ కర్నూలువారు ఏ టెండరు అయినను అన్ని టెండర్లను ఏ కారణమును ఉదహరించకయే నిరాకరించుటకు సర్వాధికారము కలిగియున్నారు.

(సం.) పి. వెంకన్న,
సూపరింటెండింగ్ ఇంజినీయరు(ఆర్.&బి.)
కర్నూలు సర్కిల్, కర్నూలు—2.

DIPR&T. 168/Advt/75

పల్లెప్రాంతాల్లో అలాంటి ఇలాంటి వస్తువులు పనికిరావు



కారణాలు ఒక్కటే కాదు అనేకం:

● క్రాంప్టన్ కపల్డ్ పంపుసెట్టు చాలా బలమైనది. ఆకారంలో చిన్నది, బరువు తక్కువ. అందుచే, అటూయిటూ తీసుకు వెళ్ళటానికీ, బిగించటానికీ ఎంతో వీలు.

● హైడ్రాలిక్ బేలన్సింగ్ వలన క్రాంప్టన్ కపల్డ్ పంపుసెట్టు యితర పంపుసెట్లకన్న ఎక్కువ కాలం పనిచేస్తుంది.

● క్రాంప్టన్ పంపుసెట్టు విశేషంగా తయారుచేయబడటం వలన, లోపలికి గాలి చొరబడదు. అందుకే యిది యితర పంపులకన్న సమర్థవంతంగా పనిచేస్తుంది.

● క్రాంప్టన్ పంపుసెట్టు యొక్క హైడ్రాలిక్ మరియు యాంత్రికమైన 'ఎఫిసియన్సీ' చాలా ఎక్కువైనది కావటం వలన, విద్యుత్తుపైన అయ్యే ఖర్చు తగ్గుతుంది.

అదే విధంగా క్రాంప్టన్ స్టార్టర్‌లో కూడా చాలా ఉపయోగాలూ, సదుపాయాలూ ఉన్నాయి. కేవలం క్రాంప్టన్ స్టార్టర్‌లో మాత్రమే, లోపలే 'సింగిల్ ఫేజింగ్ ప్రివెంటర్' ఉంది. అందువలన క్రాంప్టన్ స్టార్టర్ యొక్క ఖరీదు మిగతా కంపెనీల స్టార్టర్లకన్న ఎంతో తక్కువ. వేర్వేరు 'హార్స్ పవర్'గల మోటర్లకు వాడటం కోసం, కేవలం క్రాంప్టన్ స్టార్టరు యొక్క 'హీటర్ ఎలిమెంట్' మారిస్తే చాలు. కాని యితర స్టార్టర్లకు అయితే 'రిలే'ను పూర్తిగా మార్చవలసి ఉంటుంది. అంటే మీకు మళ్ళీ పొదుపు అన్నమాట. బదిగాళ్ళ క్రాంప్టన్ స్టార్టర్‌లో 'అమిటర్'ను లోపలి భాగంగా బిగించవచ్చును. చాలా ఇతర స్టార్టర్లలో యీ వీలు ఉండదు.





ఇంకా ప్రత్యేకమైన విషయం ఏమిటంటే, ప్రతి క్రాంప్టన్ మిషనుతోబాటు మీకు లభించే క్రాంప్టన్ గ్రీవ్స్ వారి విశేషమైన అమ్మకం-తర్వాత-సేవా సౌకర్యం. అసమానమైన పనితనం. దీర్ఘకాలపు అనుభవం.

వ్యవసాయదారుడి అవసరాలు వ్యవసాయదారుడికి తెలుసు. లేదా—

క్రాంప్టన్ గ్రీవ్స్ లిమిటెడ్

పల్లెప్రాంతాల్లో క్రాంప్టన్ లాంటి వస్తువులు కావాలి
అది కపల్డ్ పంపుసెట్టు అయినా
లేక స్టార్టరు అయినా

రిటైల్ వస్త్రవ్యాపారులకు సుస్వాగతము!.....

మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్స్ వారు మమ్ములను ఆంధ్రరైజ్ సెమీ షూట్ సేక్ జిలద్వారా నియమించినారు। గాన, మీకు కావలసిన వస్త్రములను మావద్ద ఖరీదు చేసి మమ్ములను ప్రోత్సాహింప గోరుచున్నాము।

మీ ఆగమనాభిలాషులు.....

వేదశ్రీ టెక్ స్టయిల్స్ 103, వస్త్రలత బిల్డింగ్, విజయవాడ PHONE 73798 (res) 75940 (res)

BOBBY — SUVARNA

ఉబ్బసవ్యాధి పీడితులకు గమనిక

చిత్రకూట ఆస్త్మ మూలిక

అన్నమూ, దగ్గు, ఊపిరిరాడకపోవటం వంటి రోగములు 26—2—75 తేది నిండు పౌర్ణమినాడు పాలలో మూలికను సేవించిన పూర్తిగా నయమగును. ఇంగ్లీషులో వ్రాయండి

Dama Haran Ashram
P. O. Chitrakut. U.P. 210204

ఆపరేషన్ అవసరం లేకుండానే మొలలు ముడుచుకు పోయేటట్లు చేసే అద్వితీయమైన ఔషధం



ప్రిపరేషన్ హెచ్*

అమెరికన్ డాక్టర్లవల్ల పరిశీలించబడింది

- నిమిషాల్లో దురదను పోగొట్టుతుంది.
- తక్షణం నొప్పిని నివారించుతుంది.
- పీడనైన సందర్భములలో తప్ప, ఆపరేషన్ అవసరం లేకుండానే మొలలు ముడుచుకుపోయేటట్లు చేస్తుంది.
- బాధపేసి దాన లేకుండా విశేషన మియ్యేటట్లు చేస్తుంది.

ఉపయోగం!

మూలవ్యాధిని గురించి వివరదాత్మకమైన చిన్న పుస్తకం ఒక ఉచిత ప్రతి కోసం (25 పైసల తపాలా బిళ్లలను జతపరచి) డిపార్టుమెంట్, PH 62 A పోస్టు బాక్స్ నం. 10133 బొంబాయి 400 001, కేవే వ్రాయండి.

*Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.
743-PH-92 TEL

పొంగల్ యాత్రిక

పారిశ్రామిక ప్రదర్శన

2-3-75 వరకు పొడిగించడమైనది.

అన్నానగర్, మద్రాసు

మ. 2గం. — రాత్రి 10 గం. వరకు

ప్రవేశము 50పై, రేపటి కార్యక్రమం 12.2.75సా.6.30గంటలకు ఉచితఫిలిం ప్రదర్శన A. L. S. "పూదకణ్ణి" (మళయాళం)

English : M.G M's "The Funniest-Man in the World" Charli Chaplin

కలైరంగం 6.30 గంటలకు.

సవ.వ్రణ: గోకుల్‌హోటల్ ప్రవేశంఉచితం ప్రత్యేక బస్సులు రాత్రి 10.30గం.వరకు

నేటి రచనల తీరుతెన్నులు: ప్రముఖ రచయితల విమర్శ

విజయవాడ, ఫిబ్రవరి 10: కేవలం వినోదమే కాక, నేడు మాత్రమే చెప్పదగినదిగా ఉండరాదని, ప్రయోజనాత్మకమయిన రచనలు నాడుమాత్రంగా కాకుండా వాటికి శాశ్వత విలువ ఆపాదించబడే రచయితలను ప్రముఖ రచయితలు పొగుడుతారు.

నేటి ఉదయం విజయవాడ ప్రెస్‌క్లబ్ సమావేశంలో శ్రీమతి రతన్‌ప్రసాద్, శ్రీమతి పోలాప్రగడ రాజ్యలక్ష్మి, శ్రీమతి పరిమళా సోమేశ్వర్, శ్రీమతి అచ్చమ్మ, విశేషంగా శ్రీమతి కె. రామలక్ష్మి, కుమారి వాసిరెడ్డి సీతాదేవి మాట్లాడారు. సభకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ పి. వి. రాజగోపాలరావు అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షుడు శ్రీ మూలి గోపాల కృష్ణ స్వాగతం చెప్పారు.

శ్రీమతి రతన్‌ప్రసాద్ మాట్లాడుతూ, ఆధునిక సాహిత్యాన్ని గురించి వివరించారు. నాటికలు, నాటకాలకు సాహిత్యంలో గల స్థానాన్ని వివరిస్తూ, నేటి రచయితలు శ్రోతలను, పాఠకులను దృష్టిలో ఉంచుకోవలసి ఉన్నదన్నారు.

శ్రీమతి పోలాప్రగడ రాజ్యలక్ష్మి కథానిక రచనను వివరిస్తూ, నేడు పత్రికలు అధికంగా చెలువడడం రచయితలకు ఒక విధంగా లాభకరంగాను, మరో విధంగా నష్టంగాను పరిణమించిందన్నారు. రచనల్ద్వారా ధనసంపాదనకు వీలు కలిగింది కాని ప్రమాణాలకు విలువ పోతోందని, ఇందువల్ల ముందుముందు దేనికి తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడుతుందని, ఆ దృష్టితో రచయితలు వ్యవహరించాలని కోరారు. కథలలోను, నవలలలోను, ప్రతి సాహితి ప్రక్రియలోను వ్రాదయ స్పందనతో రచన సాగాలన్నారు. రచనలో రచయిత కనపడాలన్నారు.

శ్రీమతి పరిమళాసోమేశ్వర్ మాట్లాడుతూ రచనలు ప్రయోజనాత్మకంగా ఉండాలన్నారు ప్రజలపై రచనల ప్రభావం కనపడక తప్పదని, అందుచేత రచయితలు బాధ్యతతో మెలగవలసి ఉన్నదని చెప్పారు.

శ్రీమతి అచ్చమ్మ విశేషానందదేవి మాట్లాడుతూ, నేటి రచనల తీరు తెన్నులను నిశితంగా విమర్శించారు. స్వభావాన్ని దృష్టిలో పెట్టుకుని రచయితలు రచనలను సాగిస్తున్నారనీ ఇది తగదనీ, ఆత్మ విమర్శ చేసుకుని ముందుకు సాగాలనీ కోరారు. ప్రజలకు ఉపయోగపడని, పైగా వారిని తప్పు త్రోవలనడ్డగించడానికి అవకాశం కలిగించే రచనలనుచేసి, సమాజాన్ని పాడు చేయడం కన్నా పాపం మరొకటి లేదన్నారు. ప్రస్తుత వాతావరణాన్ని చూస్తే రచన నిరసించి, చేసేదయిన పని ఏదయినా నిర్మాణాత్మకంగా సాగించడం మంచిదని తోస్తున్నదన్నారు.

శ్రీమతి కె. రామలక్ష్మి మాట్లాడుతూ విజయవాడ వంటి పట్టణంలో జర్నలిజం కోర్సును ప్రవేశపెట్టి, వారికి తెలుగు పత్రికలలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. రచనా సాగించడంలో రచయితలు, రచనలను స్వీకరించడంలో పత్రికాధిపతులు గురుతర బాధ్యతలను వహించవలసి ఉన్నదన్నారు. రచనలను స్వీకరించడంతో పత్రికల నిర్వాహకుల ఇబ్బందులను వివరించి, మంచి సాహిత్యం వెలువడడానికి రచయితలు తోడ్పడాలన్నారు.

కుమారి వాసిరెడ్డి సీతాదేవి మాట్లాడుతూ రచనలలో వాస్తవికత ఉండాలన్నారు. పత్రికల నిర్వాహకులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తూ, వాస్తవికత అంటే పాడులను ఆకర్షించడం కాదనీ, పత్రికలు పాఠకుల స్థాయికి దిగజారి పోకుండా, మంచి సాహిత్యాన్ని అందించి వారి విజ్ఞానాభివృద్ధికి తోడ్పడాలనీ, పత్రికలు ఈ బాధ్యత లేనుకుంటే తప్ప మంచి సాహిత్యం లాగదనీ చెప్పారు.

ప్రెస్‌క్లబ్ కార్యదర్శి శ్రీ టి. సి. విఠల్ వందన సమర్పణ చేశారు.

—o:o—

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య

హైదరాబాదు, ఫిబ్రవరి 10: ప్రాంతీయ తత్వాలను విడనాడి అన్ని కోర్కెల సాధనకు సమైక్యంగా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ బి. లక్ష్మయ్య ఇటీవల ఖమ్మం జిల్లా ఉపాధ్యాయ సమాఖ్య కార్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ ఉద్బోధించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి శ్రీ పి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఖమ్మం జిల్లా ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య సమావేశకర్త శ్రీ అల్. రాఘవయ్య ప్రసంగిస్తూ, తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలోను తమ సమాఖ్య బలమైన సంఘంగా రూపొందించడానికి కృషి చేయవలసిని ఉపాధ్యాయులను కోరారు.

శ్రీ బి. నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

ప్రధానోపాధ్యాయునిగ విద్యాలయంలో మూడు సంవత్సరాలను ప్రవేశ పెట్టినందుకు కేంద్ర ప్రభుత్వం పెన్షన్ అవార్డు పొంది జాతీయోత్సవంలో పాల్గొని కారాగార శిక్ష అనుభవించి ఆస్తిని పోగొట్టుకున్న శ్రీ మద్దుటూరి రామకృష్ణగారికి న్యాయం కలుగ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రభుత్వాన్ని కోరింది.

—o:o—

వెండి, బంగారం ధరలు

ఫిబ్రవరి 10:

బొంబాయి మార్కెట్		
వెండి రెడీ	రు.	1038—00
బంగారం	రు.	534—00
కలకత్తా మార్కెట్		
వెండి రెడీ	రు.	1015—00
హైదరాబాదు మార్కెట్		
వెండి 1 కిలో	రు.	1050—00
„ 10 గ్రా.	రు.	11—00

కట్నంపై పేచీపెట్టే వ్యక్తికి ఏడాది జైలు శిక్ష: ఒరిస్సా ప్రభుత్వం ప్రతిపాదన

భువనేశ్వర్, ఫిబ్రవరి 10: మీరా పనుయంలో కట్నం ఇవ్వలేదనిగాని, తక్కువకట్నం ఇచ్చారని గాని భార్యతో కాపురం చేయడానికి అంగీకరించని వ్యక్తికి ఒక సంవత్సరం జైలు శిక్షగా రు. 10 వేలు వరకు జరిమానా విధించడాన్ని, పిలుగా కట్న నిషేధ చట్టానికి సవరణ తేవాలని ఒరిస్సా మంత్రివర్గం నిన్న నిర్ణయించింది. ఈ సవరణలను రాష్ట్ర శాసన సభ ఆమోదించడానికి ముందు కేంద్ర ప్రభుత్వం ఆమోదించవలసి ఉంది.

ఈ బిల్లుప్రకారం పూర్తిగానో, కొంత భాగం గానో భార్యను ఇచ్చే అధికారం కోర్టుకు ఉంటుంది. అయితే కట్నం ప్రస్తావే లేకుండా భార్యతో కాపురం చేయడానికి నిర్మొహమాటంగా నిరాకరించి, ఇష్టమైన భర్తను చేయడానికి వీలు ఉంటుంది. ఇప్పటి పరిస్థితి ఇలా, మన్నించబడుతోంది. ఇక్కడ, అలాగే పరిణామాలకు కూడా ఆమోదం తెలుపుతుంది.

మరైనా బాధను కలవళ్ళకు చెప్పుకుంటే సరిపోదు, ఆ విషయం పరిష్కారమయ్యేటట్లు అయితే అవి ఆమ్మలకు ఇతరులకు బదిలీ చేసి మాట్లాడు కోర్టులోనైనా కూడా మరో సవరణను తీసుకురావాలని సంకల్పించారు.

ఈనెల 14 విడుదలై ఉత్సవంగా

వారాహారాధ్య... శత్రుఘ్నసిన్హా రెస్పాన్స్ చూడండి!



చోరి చోరి

సంగీతం శంకర్ జైకిషన్ శ్రీనివాసుల వింటర్‌ప్రైజెస్ రిలీజ్ DEVI

సంఘాన్ని పెన్నుపోటు పొడిచేవారి నది గౌరవిస్తుంది. సంఘాన్ని గౌరవించేవాళ్ళనది పెన్నుపోటు పొడుస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే సంఘం ఒక గంగిగోవులాంటిది. దానికి గడ్డి పెడితే పాలిస్తుంది. పాలుపోస్తే గడ్డి కూడా ఇవ్వదు.



ఈ దిగువ చిత్రములు ఫ్రీడేడ్ ఏరియాకు రిజర్వ్ రైట్స్ ఇవ్వబడును!.... ఆసక్తి కలవారు సంప్రదించండి!.....

సాగర్ ఆర్ట్ ఇంటర్నేషనల్స్ చరస్ ధర్మేంద్ర, హేమమాలిని మెహమూద్, అజిత్ సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్ దర్శకత్వం: రామానంద్ సాగర్	పీతాయి యూనివర్సల్ సాధా విశోద్ ఖన్నా, యోగితాబాలి, రంజిత్ సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్ దర్శకత్వం: సుదేష్ ఇన్సార్	జనతా అత్తి గాల్ గులాబీ సైన్ షరాబీ కిరణ్ కుమార్, రాధా బాబూ, రంజిత సంగీతం: శ్యామ్‌జీ ఘన్, శ్యామ్‌శ్రీ దర్శకత్వం: పేరిశెట్టి	సబీనా బ్రదర్స్ చోరీ మేరా కామ శశికపూర్, శత్రుఘ్న సిన్హా, అశోక్ కుమార్, ప్రాణ్ సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ దర్శకత్వం: విజయ్
సత్యజిత్ బోస్ పిక్చర్స్ మధుమురార్ సంజయ్, పద్మినీ కొల్హాపురి, అశోక్ కుమార్ సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్ దర్శకత్వం: సత్యజిత్ బోస్	సప్తపుత్రా పిక్చర్స్ ఇన్‌స్పెక్టర్ ఈగిల్ సంజీవ్ కుమార్, నీలం మెహ్రా బిందు, రంజిత్ సంగీతం: మదన్ మోహన్ దర్శకత్వం: విశ్వామిత్ర ఆదిల్	సాగర్ ఆర్ట్ ఇంటర్నేషనల్స్ రామ్ భరోసా రణధీర్ కపూర్, రేఖా సంగీతం: రవీంద్ర జైన్ దర్శకత్వం: ఆనంద్ సాగర్	పరాశక్తి పిక్చర్స్ పరమాత్మ శత్రుఘ్నసిన్హా, రేఖా, ప్రదీప్ కుమార్ సంగీతం: బాబుజీ దర్శకత్వం: చాంద్
రామాయణ అత్తి ఖూన్ దోస్త్ శత్రుఘ్నసిన్హా, రాజేష్ పురి మీతు ముఖర్జీ సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ దర్శకత్వం: ముతాల్ గురూ	ఖోస్లా వింటర్ ప్రైజెస్ కబీలా ధీరజ్ ఖన్నా, రేఖా, ప్రేమ్‌నాథ్, బిందు సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్ దర్శకత్వం: బోలు ఖోస్లా	కామన్ అమితాబ్ బచ్చన్, నిరూపాయ్, హీనా కౌసర్, సుజిత్ కుమార్, వహీదా కుమార్ సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ దర్శకత్వం: నరేంద్ర బేడి	సాగర్ వింటర్ ప్రైజెస్ జత్రే బదన్ కిరణ్ కుమార్, కుంకుం, నీనా సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్ దర్శకత్వం: రామానంద్ సాగర్

BOBBY — DEVI

శ్రీవిజయలక్ష్మీ ఫిలింస్ గాంధీనగర్ విజయవాడ-3 PHONE: 77096

బ్యాటరీ ఆగిపోతున్నట్లయితే



దానికి కారణం నాసిరకం ఆటో కేబులు.

Finolex సరియైన అమరికకు.

ఫినోలెక్స్ ఆటో కేబుల్సుకు పుష్ట క్రేష్టమైన కోర్స్, ఇన్సులేషన్ బాటరీనుండి స్టార్టరుకు శక్తి కొనిపోయేందుకు మరియు మీ కారులోగల కరెంటు వినియోగపు తావులకు శక్తి ప్రవహింపచేయుటకు నమ్మకంగా పనిచేయగలవని నిరూపించబడినవి.

Finolex Cables Limited PIMPRI, POONA-411 018
Sole Selling Agents: FINOLEX SALES CORPORATION, BOMBAY-400 004 • PHONE: 356795.

ADVERTS FCL 69

ఇదు సంగతి సంగతి

వచ్చే వారం

KOWMUDI PICTURES

కౌముది పిక్చర్స్

రామయ్య తండ్రి

కలర్

నిర్మాత: యం. యస్. రెడ్డి దర్శకత్వం: బి.వి. ప్రసాద్

అంధ్రభూమి విజయ పిక్చర్స్ జైజాం నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ మైసూరు సుధా చిత్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.